# 26

# “ఆ దినమందు”

## (యెషయా 27)

27వ అధ్యాయంలో ఉన్న పదజాలం ఎంతో తికమకచేసేదిగా ఉంటూ రెండు విషయాలు చిత్రీకరిస్తుంది, దుష్టత్వాన్ని శిక్షించుట గురించి, దేవుని ప్రజలు నిజమైన ఆరాధనకు పునరుద్ధరించబడుట గురించియున్నది. 13 నుండి 23వ అధ్యాయం వరకు వివరించబడిన ప్రత్యేక తీర్పును గురించి గాక అందరి సాధారణమైన తీర్పు మరియు ఆత్మీయ పునరుద్ధరణను గూర్చి ప్రవక్త మాట్లాడుచున్నాడు.

### శత్రువును ప్రభువు లొంగదీస్తాడు (27:1)

> ఆ దినమున యెహోవా గట్టిదై గొప్పదై బలమైన తన ఖడ్గము పట్టుకొనును
> తీవ్రసర్పమైన మకరమును వంకరసర్పమైన మకరమును ఆయన దండించును.
> సముద్రము మీదనున్న మకరమును సంహరించును.

యెషయా యిలా అంటున్నాడు, “ఆ దినమున యెహోవా ... తీవ్ర సర్పమైన మకరమును ... దండించును” (1 వచనం). ఇక్కడ “ఆ దినమున” అని వాడబడిన పదం 24వ అధ్యాయంనుండి 27వ అధ్యాయం లోపల ఏడు పర్యాయములు వాడబడినది, “దినము” అనే మాట తీర్పుకు సంబంధించిన ప్రాముఖ్యమైన పదంగా ఈ వాక్యభాగమంతటిలో వాడబడినది. అది రానురాను ఒక పద్యరూపకమైన అధ్యాయంగా వెలసిల్లుచున్నది.

ఇక్కడ “ఖడ్గ మృగము” మరియు “చిరుతపులి”ని గురించి చెప్పబడడమనేది అనేక ఊహలకు కారణమవుతుంది. పాత నిబంధనలో ఈ “చిరుతపులి” అనే మాట ఆరు పర్యాయాలు కనిపిస్తుంది.[1] అనగా అది “సర్పము” లేక “సముద్రంలోని భారీ జంతువు” అని అర్థం. ఎంతోమంది ఆధునిక తర్జుమాదారులు మూలపదైన *Livyathan* అన్న పదంనుండి ఆ మాటను ఉన్నదున్నట్టుగానే వ్రాస్తున్నారు.[2] అసలు ఏ జంతువై ఉంటుందో గుర్తించకుండ ఉన్నారు. సూటిగా కనుక్కునే ప్రయత్నం చేయకుండానే వారలా చేస్తున్నారు. కొంతమంది పండితులు ఈ “Leviathan” అనేది ఏదో పురాణాల్లోవున్న జంతువు అని అభిప్రాయపడుతున్నారు.[3] ఇంకా కొందరు ఈ లేవియతన్ అనబడింది డైనోసరస్ అని అన్నారు.[4] ఈ లేవియతన్ ముసళ్ళ జాతికి చెందినది, లేదా తిమింగలం లేదా డ్రాగన్ జాతికి చెందినది[5] అంటారు. నా అభిప్రాయాన్నిబట్టి యిది నిజమైన జంతువు అయుంటుంది కాని అది యేమైయుందని మాత్రం వివరించి చెప్పలేము. ఈ జంతువు “సర్పముతో” (*nachash*) సమజ్జీగా ఉంటుంది మరియు “మకరము” (*thannin*). ఇక్కడ అర్థమయ్యే విషయాలేమంటే, అన్ని రకములు శత్రువులై యుంటారని, అది పెద్ద శత్రువైనా చిన్న శత్రువైనా సరే దేవుని కోపానికి గురి కావలసిందే శిక్షించబడవలసిందే.[6]

## ప్రభువు యొక్క ద్రాక్షాతోట (27:2–6)

ఫలవంతము లేని దేవుని ప్రజల గురించి ఒక అలంకార ప్రాయంగా 5వ అధ్యాయంలో యెషయా వివరిస్తున్నాడు. దీని సారాంశమేమంటే, ఇశ్రాయేలీయుల యొక్క అపనమ్మకగత్వం మరియు మంచి ఫలాలు కోయడంలో విఫలులై యుండడం.

ఆ దినమున, మనోహరమగు ఒక ద్రాక్షావనముండును
దాని గూర్చి పాడుడి.
యెహోవా అను నేను దానిని కాపుచేయుచున్నాను
ప్రతి నిమిషమున నేను దానికి నీరు కట్టుచున్నాను
ఎవడును దానిమీదికి రాకుండునట్లు
దివారాత్రము దాని కాపాడుచున్నాను.
నాయందు క్రోధము లేదు
గచ్చపొదలును బలురక్కసి చెట్లును ఒకవేళ నుండిన యెడల
యుద్ధము చేయువానివలె నేను వాటిలోనికి వడిగా జొచ్చి తప్పక వాటిని కాల్చివేయుదును.
ఈలాగున జరుగకుండునట్లు జనులు నన్ను ఆశ్రయింప వలెను
నాతో సమాధానపడవలెను వారు నాతో సమాధాన పడలెను
రాబోవు దినములలో యాకోబు వేరుపారును ఇశ్రాయేలు చిగిర్చి పూయును.
వారు భూలోకమును ఫలభరితముగా చేయుదురు.

మరియు, యిక్కడ చర్చనీయాంశము ద్రాక్షాతోట (2 వచనం), దాని కాపరి **ప్రభువు** (3ఎ వచనం). ఒక తోటమాలి ద్రాక్షాతోటను కాపాడి నిర్వహించుచున్న రీతిగా, **ప్రభువు** కూడ తన ప్రజలను కాపాడి సంరక్షిస్తాడు (3బి–6 వచనాలు). "నాయందు క్రోధము లేదు" అనే మాట ఎలాంటి భావం కలిగిస్తుందంటే దేవునికి తన ప్రజలమీద ఉన్న కోపము సద్దుమణిగింది అని. "గచ్చపొదలు" మరియు "బలురక్కసి చెట్లు" శత్రువులకు సూచనగా యున్నాయి. వాటికి ఎలాంటి శక్తిలేదు. ఆయన "వాటిలోనికి వడిగా చొచ్చి తప్పక వాటిని కాల్చివేయును" (4 వచనం).

దీని ఫలితం ప్రజలు ఫలభరితులుగా యుండుటయే. తన ఆజ్ఞలకు విధేయులైనవారికి దేవుని యొక్క అభయం ఆశీర్వాదం గురించి చక్కని వివరణ యిక్కడ యివ్వబడింది. వారి పోషణకై కావలసిన దానిని ఆయన అనుగ్రహిస్తాడు ("నీరు") అలా చేయడంవలన ఉద్దేశింపబడిన ఎదుగుదల ఫలితం తప్పక అనుగ్రహింపబడింది. Clyde M. Woods గారు యిలా అంటున్నారు, "క్రీస్తు యొక్క సువార్త వాక్యముద్వారా ఇశ్రాయేలీయుల యొక్క ఆత్మీయ పరిణత ద్వారా ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి జరుగుతుంది అన్న సంపూర్ణ అభిప్రాయం."[7]

## శిక్ష ద్వారా పరిశుద్ధపర్చుట (27:7–11)

అతని కొట్టినవారిని ఆయన కొట్టినట్లు ఆయన అతని కొట్టెనా?
అతనివలన చంపబడినవారు చంపబడినట్లు అతడు చంపబడెనా?
నీవు దాని వెళ్లగొట్టినప్పుడు మితముగా దానికి శిక్ష విధించితివి
తూర్పుగాలిని తెప్పించి కఠినమైన తుపానుచేత దాని తొలగించితివి.
కావున యాకోబు దోషమునకు ఈలాగున ప్రాయశ్చిత్తము చేయబడును

ఇదంతయు అతని పాపపరిహారమునకు కలుగు ఫలము.
ఛిన్నాభిన్నములుగా చేయబడు సున్నపురాళ్లవలె అతడు బలిపీఠపు రాళ్లన్నిటిని
కొట్టునప్పుడు
దేవతాస్తంభము సూర్యదేవతా ప్రతిమలు ఇకను మరల లేవవు.
ప్రాకారముగల పట్టణము నిర్జనమై అడవివలె విడువబడును
విసర్జింపబడిన నివాసస్థలముగా నుండును
అక్కడ దూడలు మేసి పండుకొని దాని చెట్లకొమ్మలను తినును.
దానికొమ్మలు ఎండినవై విరిచివేయబడును
స్త్రీలు వచ్చి వాటిని తగలబెట్టుదురు.
వారు బుద్ధిగల జనులు కారు
వారిని సృజించినవాడు వారియందు జాలిపడడు.
వారిని పుట్టించినవాడు వారికి దయచూపడు.

శిక్షించు అనగా, క్రమశిక్షణ చేయుటకైన ఒక రకమైన విధానం అని తద్వారా దుష్టత్వాన్ని శుద్ధిచేయగలమని యెషయా సవివరంగా చెప్పినాడు. దేవుని ప్రజలు వారి వారి దేశము ప్రాంతమునుండి వెళ్ళ గొట్టబడినారు (7, 8 వచనాలు).

యెషయా యిలా వివరిస్తున్నాడు, "కావున యాకోబు దోషమునకు ఈలాగున ప్రాయశ్చిత్తము చేయబడును; ఇదంతయు అతని పాపపరిహారమునకు కలుగు ఫలము ..." (9 వచనం). "యాకోబు" అనబడినది "ఇశ్రాయేలుకు" పదముగా వాడబడినది (ఇక్కడ ఉత్తర, దక్షిణ రాజ్యాలను కలుపుకొని), అంటే యిది ప్రత్యేకముగా ప్రవక్తలకు సంబంధించినది.[8] విగ్రహాలను ధ్వంసం చేయుట ద్వారా యూదా యొక్క అతిక్రమములు క్షమించబడతాయి, క్షమాభిక్ష ప్రసాదించబడుతుంది. అసలుసిసలైన పశ్చాత్తాపం అంటే ప్రతి విధమైన విగ్రహారాధనకు దూరంగా ఉండుటయే.

ఎవరైతే దేవునికి వ్యతిరేకంగా పాపం చేస్తారో వారికి 10 మరియు 11 వచనాల్లో వివరించబడిన శిక్ష అమలుచేయబడుతుంది. దేవుని పరిశుద్ధతను గురించి వారు సరిగా "గ్రాహ్యం చేసుకోవడంలో" పూర్తిగా విఫలులైయున్నందున దానికి ఫలితంగా దేవుడు తన కరుణా ఐశ్వర్యాలను వారికి చెందకుండ చేశాడు.

### దేవుని ప్రజలు పునరుద్ధరించబడుట (27:12, 13)

ఇక్కడ శేషము యొక్క సిద్ధాంతము ప్రకటించబడడం అనగా చెరనుండి తిరిగి వచ్చిన శేష జనము గురించి ప్రకటించబడడం మనం గమనిస్తున్నాం.

ఆ దినమున యూఫ్రటీసు నదీప్రవాహము మొదలుకొని ఐగుప్తునదివరకు యెహోవా తన ధాన్యమును త్రొక్కును. ఇశ్రాయేలీయులారా, మీరు ఒకరినొకరు కలిసికొని కూర్చబడుదురు. ఆ దినమున పెద్ద బూర ఊదబడును. అష్షూరుదేశములో నశింప సిద్ధమైనవారును ఐగుప్తుదేశములో వెలివేయబడినవారును, వచ్చెదరు, యెరూషలేములోనున్న పరిశుద్ధపర్వతమున యెహోవాకు నమస్కారము చేయుదురు.

"యూఫ్రటీసు" మరియు "ఐగుప్తు నదీ ప్రవాహములు" (12 వచనం) అబ్రాహాముకు వాగ్దానం చేయబడిన వాగ్దాన భూమియొక్క ఎల్లలను నిర్ధారిస్తున్నాయి (ఆదికాండము 15:18). అంటే వ్యవసాయదారుడు కోత తరువాత ప్రాముఖ్యమైన దిగుబడి ఎంత జాగ్రత్తగా

భద్రపరుస్తాడో అదేమాదిరి దేవుడు “ఇశ్రాయేలు కుమారులను” తిరిగి తీసుకునివస్తాడు.

“పెద్ద బూర” ఊదబడును (13 వచనం) చెరనుండి విడుదలను యెషయా ప్రకటిస్తున్నాడు. ఇక్కడ “బూర” (*shophar*) అనునది “సునాద సంవత్సరమును” గూర్చిన చిహ్నాన్ని తెలియజేస్తుంది (లేవియకాండము 25:9–13) మరియు ఆయా ప్రాముఖ్యమైన సమావేశాలను గూర్చియు తెలియజేస్తుంది (సంఖ్యాకాండము 10:1–10). Hailey గారు యిలా అన్నారు, “ఇక్కడ బూర ఊదబడడమంటే, ఆరాధించడానికి ప్రజలను కొండమీదకు సమకూర్చుటకు అంతేగాక ధర్మశాస్త్రం సూచించు పాపానికి ప్రాయశ్చిత్తమును సంపూర్ణంగా అనుగ్రహింపబడెనని ప్రకటించుట.”[9]

ఈ విధంగా ఈ సర్వసాధారణమైన ఈ వాక్యము ముగియుచున్నది, అది సాధారణమైన తీర్పు గురించి, దాని తర్వాత 24 నుండి 27వ అధ్యాయంవరకు ప్రభువు యొక్క రాకడ దినమును గూర్చిన గంభీరమైన అంశము గురించి అందించబడింది. యూదా మీద తదనంతరం ప్రపంచమంతటి మీద ఆయన ప్రజలమీదకు వెంటనే విరుచుకుపడే ఆయన తీర్పు గురించి చిత్రీకరించబడినది. ఇది త్వరలో రానైయున్న నూతన ఇశ్రాయేలు గురించి యూదులు అన్యజనులు కలిసి దేవుని ఆరాధించుటకు సీయోను పర్వతమునకు ఎక్కవలసి యున్నది. ఇంతవరకు యెషయా ఈ అధ్యాయాల్లో చూచిన దర్శనాత్మకమైన సంఘటనలు అచ్చంగా జరిగినట్లుగానే ప్రస్తావించబడినవి అయినప్పటికి వాటి చివరి తీర్పు యొక్క నెరవేర్పు భవిష్యత్‌లో వుంటుంది.

సూచనలు

[1]యోబు 3:8; 41:1 (40:25 హెబ్రీలో); కీర్తనలు 74:14; 104:26; యెషయా 27:1. [2]NIV, NEB, NRSV, JB, మరియు NASBలతో పోల్చు. [3]Harold H. Rowley, *Job,* New Century Bible series (Greenwood, S.C.: Attic Press, 1970), 332. [4]Eric Lyons, “Behemoth and Leviathan - Creatures of Controversy,” *Reason & Revelation* 21 (January 2001): 1-7లో వివరణతో కూడిన చర్చ యివ్వబడింది. [5]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (Oxford: Clarendon Press, 1972), 531. [6]Edward J. Young, *The Book of Isaiah,* vol. 2, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1965), 235. [7]Clyde M. Woods, *People's Old Testament Notes: Isaiah* (Henderson, Tenn.: Woods Publications, 2002), 115. [8]ఇశ్రాయేలీయులు “యాకోబు యిల్లు” అని పిలువబడినారు (ఆమోసు 3:13; 9:8; మీకా 2:7), “యాకోబు కుమారులు” (మలాకీ 3:6), “యాకోబు సంతతి” (యెషయా 45:19), లేదా సులభంగా “యాకోబు” (యెషయా 9:8; హోషేయ 10:11) అని పిలువబడుచున్నది. [9]Homer Hailey, *A Commentary on Isaiah* (Grands Rapids, Mich..: Baker Book House, 1985; reprint, Louisville, Ky.: Religious Supply, 1992), 224.

## వాక్యభాగాన్ని బోధించుట

ఎడ్డీ క్లోయర్

### ❖❖❖ దేవుడు మరియు ఆయన పిల్లలు ❖❖❖
### (27 అధ్యాయము)

ఈ ప్రాముఖ్యమైన పాఠ్య భాగంలో మనం గమనించడంలో ప్రత్యేకత ఏమనగా ఒక

అధ్యాయమంతా దేవుడు తన ప్రజలను క్రమశిక్షణ చేయడం గురించియున్నది. దేవుడు కోరుకునేది ఏమిటో, ఆయన హృదయ వాంఛ ఏమైయున్నదో అన్న విషయాలను గురించి చూడగలము. తన ప్రజలు విధేయతతో తనకు సహకరించినట్లయితే దేవుడు వారికోసం ఏమి చేయగలడో అనే దాని గురించి వాక్య భాగం వివరిస్తుంది. ఒక తండ్రి అనబడినవానికి తన కుటుంబ సభ్యులపట్ల ఎలాంటి బరువు బాధ్యతలు సూటియైన లక్ష్యాలు ఉంటాయో అలాగే దేవునికి ఉంటాయి. కఠిన హృదయాలు, అవిధేయతా తత్వాలు వ్యక్తుల్లో ఉండడంవలన ఆయన ఎంత యిష్టంగా చేయాలనుకున్నవి కూడ చేయకుండ ఆటంకాలు కల్గుచున్నవి.

ఆయన చేయాలి అనుకుంటే దేవుడు తన పిల్లలకు ఏమీ చేయలేడా?

*ఆయన తన పిల్లలను క్షమించుటకు ఆయనకెంతో యిష్టం.* అందుచేత, "కావున యాకోబు దోషమునకు ఈలాగున ప్రాయశ్చిత్తము చేయబడును" అని ఆయన అంటున్నాడు (9ఏ వచనం). ఎంతైనా సరే, మనం మన పాపాలు ఒప్పుకొనేటంతవరకు, విడిచి పెట్టేంతవరకు దేవుడు మనలను క్షమించగలడు. ఇంకా వాక్య భాగమిలా చెబుతుంది, "ఇదంతయు అతని పాపపరిహారమునకు కలుగు ఫలము. ఛిన్నాభిన్నములుగా చేయబడు సున్నపురాళ్లవలె అతడు బలిపీఠపు రాళ్లన్నిటిని కొట్టునప్పుడు దేవతాస్తంభము సూర్యదేవతా ప్రతిమలు ఇకను మరల లేవవు" (9బి వచనం). ఆయన తన ప్రజలను బ్రతిమలాడుచున్నాడు, "మీ పాపములు రక్తమువలె ఎఱ్ఱనివైనను అవి హిమమువలె తెల్లబడును; కెంపువలె ఎఱ్ఱనివైనను అవి గొఱ్ఱెబొచ్చువలె తెల్లనివగును" (1:18బి). కృపాయుగంలో ఉన్న క్రైస్తవులముగా సత్యాన్ని గురించి ఈ వాక్య భాగాలు గనుక మనలను ఒప్పింపజేయబడినట్లయితే మనం సిలువవైపు చూడవలసిందే.

*ఆయన తన సహవాసాన్ని తన పిల్లలమైన మనతో పంచుకుంటాడు.* ఏ తలిదండ్రులు అలా చేయరు చెప్పండి? మనము ఆయనలోను, ఆయనతోను జీవించేలాగున దేవుడు మనలను క్షమించుచున్నాడు. ఆయన మనము ఆయనకు సమీపముగా ఉండడానికి కోరుకుంటాడు. మనము ఆయనతో జీవించాలని, సహవాసం చేయాలని సంభాషించాలని ఆయన కోరుకుంటున్నాడు.

*ఆయన తన పిల్లలను రక్షించి సంరక్షించడానికి యిష్టపడుతున్నాడు.* ఎప్పుడైతే ఆయన పిల్లలు ఆయన శరణుకోరుతారో ఆయన వారికి వారు కోరిన రక్షణ సంరక్షణ కల్పించుతాడు. ఆయన ఎంతో ఉచితముగా అనుగ్రహించుచున్నాడు, "ఈలాగున జరుగకుండునట్లు జనులు నిన్ను ఆశ్రయింపవలెను. నాతో సమాధానపడవలెను వారు నాతో సమాధానపడవలెను ..." (5 వచనం). తన ప్రజలను ఆయన ఒక ద్రాక్షాతోటగా చిత్రీకరించుచూ "యెహోవా అను నేను దానిని కాపుచేయుచున్నాను ప్రతి నిమిషమున నేను దానికి నీరు కట్టుచున్నాను ఎవడును దానిమీదికి రాకుండునట్లు దివారాత్రము దాని కాపాడుచున్నాను" (3 వచనం). తన పిల్లలు తనలోనే ఆదరణ క్షేమాలను పొందాలని ఆయన ఎంతో ఉబలాటపడుచున్నాడు.

*ఎంతో మంచి భవిష్యత్ వారికి యివ్వాలని ఆయన కోరుకుంటున్నాడు.* ఆయన తన వాగ్దానాన్ని ఎంతో అలంకార ప్రాయంగా వివరిస్తున్నాడు: "రాబోవు దినములలో యాకోబు వేరుపారును ఇశ్రాయేలు చిగిర్చి పూయును. వారు భూలోకమును ఫలభరితముగా చేయుదురు" (6 వచనం). ఒక మంచి మాదిరికరమైన తలిదండ్రులు వారి పిల్లలకు మంచి భవిష్యత్‌ను సంతోష సమాధానాలు యివ్వాలని కోరుకుంటారో ఆయన కూడ అంతే కోరుకుంటాడు.

ప్రేమానురాగాల్లో మన దేవుడు అతి తీవ్రమైనవాడు. మనమెల్లప్పుడు అన్నివిధాలా సర్వముతో అభివృద్ధి చెందుతూ ఉజ్వల భవిష్యత్‌లోకి వెళ్తుండాలని ఆయన కోరికయైయున్నది. అలా జరగనట్లయితే ఆయన మనలను క్రమశిక్షణ చేస్తూ మనలను దారిలోపెట్టి ఆయన ప్రేమానురాగాలకు పాత్రులనుగా చేయడానికి సంసిద్ధుడైయుంటాడు. కొన్నిసార్లు ఆయన క్రమశిక్షణ ఎలా ఉంటున్నదంటే, మన శత్రువు చేతిలో ఓటమి కంటే విపరీత భావనతో ఉన్నట్లుంటుంది. అంటే “అతని కొట్టినవారిని ఆయన కొట్టినట్లు ఆయన అతని కొట్టెనా?” (7ఎ వచనం). ఆయన కృపాహస్త ముద్రలు వారిపై నిలిచియుండాలనే ఉద్దేశంతో వారిని సరిచేసి క్రమశిక్ష పరచడానికి ఆయన వారిని కొట్టడానికైనా వెనుకంజవేయడు సుమా?